క్లుప్తంగా

ఉన్నత స్థాయికి చేరుకోవాలి


కోడేరులో మాట్లాడుతున్న శ్రీనివాస్

పెనుగొండ: భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయాలు నెరవేర్చడానికి దళిత విద్యార్థులందరూ కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని మాలమహానాడు నల్లి రాజేష్ వర్గం జిల్లా ఉపాధ్యక్షుడు సరేళ్ల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ప్రపంచ విద్యార్థి దినోత్సవం సందర్భంగా కోడేరులో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నాయకులు రావి నాగరాజు, అరిగెల పుల్లారావు, కాకర చంద్రశేఖర్, సరేళ్ల నాగరాజు, సరిపల్లి వెంకటరత్నం, కోట చిట్టి సత్య, యల్లమెల్లి శ్రీను, కోట శ్రీను, కోట చిన్నియ్య, కోట సుధాకర్‌లు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం

పాలకొల్లు సెంట్రల్: స్థానిక అద్దేపల్లి సత్యనారాయణ మూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జువాలజీ విభాగం, హెల్త్ కేర్ సెంటర్ ఆధ్వర్యంలో క్యాన్సర్‌పై అవగాహన, సాంస్కృతిక కార్యక్రమం మంగళవారం ఏర్పాటుచేశారు. విద్యార్థులకు మన సంస్కృతి సాంప్రదాయాలు, జానపద నృత్యాలు నిర్వహించారు. ప్రతి మంగళవారం కళాశాలలో ఏర్పాటుచేసే ఈ సాంస్కృతిక కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొని జానపద నృత్యాలలో ప్రావీణ్యత సాధించాలని కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ టి.కృష్ణ అన్నారు. అధ్యాపకులు ఎం.రామకృష్ణ, వి.విజయలక్ష్మి, పి.శ్రీనివాసరావు, పి.జ్యోత్స్న, విద్యార్థులు పాల్గొన్నారు.


కెరీర్ గైడెన్స్‌పై శిక్షణ

పెనుమంట్ర: మానవత స్వచ్ఛంద సేవా సంస్థ పెనుమంట్ర శాఖ ఆధ్వర్యంలో మార్టేరు విద్యార్థి స్కూల్, శ్రీవేణుగోపాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌పై శిక్షణ ఇచ్చారు. మానవత కెరీర్ గైడెన్స్ జిల్లా కమిటీ చైర్మన్ కోడూరి రాధాపుష్పావతి ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా మెలకువలు నేర్పించారు. టెన్త్ చదువుతున్న తొమ్మిది మందికి మెడల్స్, సర్టిఫికెట్లు ఇచ్చి ప్రోత్సహించారు. మానవత పెనుమంట్ర మండల అధ్యక్షుడు బాణాల శ్రీనివాసరావు, చైర్మన్ చిర్ల సూర్యనారాయణరెడ్డి, కడలి సుబ్రహ్మణ్యం, చిర్ల శ్రీనివాసరెడ్డి, కొత్త సత్యనారాయణమూర్తి, పడాల వెంకటరెడ్డి, చిర్ల చిన్న సూర్యనారాయణ రెడ్డి, కర్రి కృష్ణారెడ్డి, కె.పద్మావతి పాల్గొన్నారు.

వసతి గృహాలపై దృష్టి సారించాలి

పెనుగొండ: వసతి గృహాల్లో మెరుగైన వసతులు కల్పించేందుకు ప్రభుత్వం దృష్టిసారించాలని మాల మహానాడు (జి.చెన్నయ్య) రాష్ట్ర అధ్యక్షుడు నన్నేటి పుష్పరాజ్ అన్నారు. మంగళవారం ఆచంట వేమవరంలో నిర్వహించిన సమావేశంలో మాలమహానాడు ఆకివీడు మండలానికి చెందిన నాయకులు ఘనంగా సత్కరించారు. గత ప్రభుత్వంలో వసతి గృహాలను పూర్తిగా నిర్వీర్యం చేసిందన్నారు. ఆకివీడు మండల ఉపాధ్యక్షుడు కేదాసి నాగరాజు, ప్రధాన కార్యదర్శి కేదాసి సూరిబాబు, కార్యదర్శి కుసుమే సతీష్, వీస్సా కోటి సత్యనారాయణ, విస్సా కోటి రాజు, కేదాసి చంటి, తోట సుబ్బారావు, ఏళ్ల రమేష్, పుచ్చకాయల చంద్రరావు, కోరం రాహుల్ పాల్గొన్నారు.

పదవులు బాధ్యతగా నిర్వహించాలి


అంబరీష్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న సురేష్

నరసాపురం: ప్రభుత్వ పదవులు పొందిన వారు బాధ్యతతో పనిచేయాలని ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు సూచించారు. ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానటరింగ్ కమిటీ నరసాపురం డివిజన్ సభ్యుడిగా ఇటీవల మళ్లీ నియమితులైన లక్ష్మణేశ్వరం గ్రామానికి చెందిన ముద్దాల సురేష్ మంగళవారం ఆర్డీఓ ఎం.అత్యుత్ అంబరీష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. అదే సమయంలో అక్కడ ఉన్న ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజుకు కూడా కృతజ్ఞతలు చెప్పారు. ఈ సందర్భంగా డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న పలు ఎస్సీ, ఎస్టీ సమస్యలను సురేష్ ఆర్డీఓకు వివరించారు. కార్యక్రమంలో ఆత్మాకమిటీ చైర్మన్ కడలి రాంబాబు, పార్టీ సీనియర్ నేత వెన్నా మురళి, కొలపర్తి రామకృష్ణ, మత్తే సువర్ణరాజు పాల్గొన్నారు.

ఏఎంసీ సెస్ బిల్లుల ఫోర్జరీ

నరసాపురం రూరల్: నరసాపురం ఏఎంసీకి చెందిన నకిలీ సెస్ బిల్లులతో తిరుగుతున్న రొయ్యల లోడు లారీ డ్రైవర్ నరసింహారావుని కృష్ణాజిల్లా పెడన చెక్ పోస్టు అధికారులు గుర్తించారు. పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే గత నెల 20వ తేదీన జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మార్కెట్‌యార్డు సెక్రటరీ సంతకాలను ఫోర్జరీ చేసి నకిలీ సెస్ బిల్లులు, రబ్బర్ స్టాంపులు తయారు చేసి యథేచ్ఛగా లోడుతో లారీ తిరుగుతున్నట్లు గుర్తించిన పెడన చెక్‌పోస్టు సిబ్బంది నరసాపురం మార్కెట్‌యార్డు సెక్రటరీకి తెలియజేసినట్టు సమాచారం. ఉన్నతాధికారులకు, నరసాపురంలో పోలీసులకు ఫిర్యాదు చేశామని సెక్రటరీ పేర్కొన్నారు. పెడనలో నిందుతుడిపై కేసు నమోదు చేసినట్టు తెలిపారు.

సీఎం జగన్‌తోనే పేదల అభివృద్ధి, సంక్షేమం

ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ పెద్దిరాజు


పోడూరు : అప్పన్నచెరువులో బస్సు యాత్రపై ప్రచారం చేస్తున్న ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ పెద్దిరాజు


పాలకొల్లు అర్బన్ : వెలుగు కార్యాలయంలో కరపత్రం అందజేస్తున్న ఎంపీపీ చిట్టూరి కనకలక్ష్మి

పోడూరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనతోనే రాష్ట్రంలో పేదల సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ పెదపాటి పెద్దిరాజు అన్నారు. నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల గోపి పిలుపుమేరకు మంగళవారం ఆయన అప్పన్నచెరువు గ్రామంలో ఆయన పర్యటించారు. పాలకొల్లులో బుధవారం నిర్వహించే సామాజిక సాధికార బస్సుయాత్రను విజయవంతం చేయాలని యువతకు, మహిళలకు పెద్దిరాజు పిలుపునిచ్చారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టాక రికార్డు స్థాయిలో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ పేద కుటుంబాల్లో వెలుగులు నింపుతున్నారని చెప్పారు. వలంటరీ, సచివాలయ వ్యవస్థతో పార్టీలు, వర్గాలు, కులమతాలకు అతీతంగా ప్రజల ముంగిటకే పథకాలు అందిస్తున్నారని తెలిపారు. మహిళలు, యువత, రైతులు, కార్మికులు, అన్నివర్గాలకు సంక్షేమ ఫలాలు అందిస్తున్న జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని అన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బీరా కుమారి, గ్రామ కమిటీ అధ్యక్షుడు గుమ్మాపు రాంబాబు, వార్డు మెంబర్లు పెదపాటి శ్రీను, అరిగెల కుమారి తదితరులు పాల్గొన్నారు.

బస్సు యాత్రను విజయవంతం చేయాలి

పాలకొల్లు అర్బన్: ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేసిన ప్రయోజనాలను వివరించేందుకు తలపెట్టిన సామాజిక సాధికార బస్సు యాత్ర విజయవంతం చేయాలని ఎంపీపీ చిట్టూరి కనకలక్ష్మి కోరారు. పాలకొల్లు మండలం యాళ్లవానిగరువు డాక్టర్ వైఎస్సార్ కాంతి పథం (వెలుగు) కార్యాలయంలో మంగళవారం డ్వాక్రా మహిళలకు కరపత్రాలను ఎంపీపీ అందజేసి బస్సు యాత్రను విజయవంతం చేయాలని కోరారు. ఎంపీడీఓ సంగాని వెంకటేశ్వరరావు, ఏపీఎం కలిగితి జ్యోతిరాణి, సీసీలు, మండల పరిషత్ మాజీ ప్రతిపక్షనేత చిట్టూరి ఏడుకొండలు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

వందలాదిగా తరలిరండి

యలమంచిలి: పాలకొల్లు గాంధీబొమ్మల సెంటర్‌లో బుధవారం మధ్యాహ్నం నిర్వహించే సామాజిక సాధికార బస్సు యాత్రకు యలమంచిలి మండలం నుంచి వందలాది మంది తరలిరావాలని పార్టీ మండల కన్వీనర్ పొత్తూరి బుచ్చిరాజు కోరారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. యలమంచిలి మండలంలోని అన్ని గ్రామాల నుంచి నాయకులు, కార్యకర్తలు మేడపాడు సెంటర్‌కి చేరుకుని అక్కడ నుంచి ర్యాలీగా పాలకొల్లు బయలుదేరాలని పేర్కొన్నారు. యలమంచిలి మండలం నుంచి కనీసం 10 వేల మంది తరలిరావాలని ఆయన కోరారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు ఎన్నో ప్రయోజనాలు కల్పించారన్నారు. డ్వాక్రా మహిళల కోసం ప్రత్యేకంగా బస్సులు ఏర్పాటు చేశామన్నారు.

పాలకొల్లు మండలం నుంచి..

సామాజిక సాధికార బస్సు యాత్రకు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు, మహిళలు తరలిరావాలని పార్టీ మండల కన్వీనర్ విప్పర్తి ప్రభాకరరావు మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. పాలకొల్లు మండలంలోని అన్ని గ్రామాల నుంచి భగ్గేశ్వరం సెంటర్‌కి చేరుకుని అక్కడ నుంచి ర్యాలీగా గాంధీబొమ్మల సెంటర్‌కి తరలి రావాలని కోరారు.

నరసాపురం ఇన్‌చార్జి ఎంపీడీఓగా వీరభద్రరావు


వీరభద్రరావు

నరసాపురం రూరల్: నరసాపురం ఎంపీడీఓ కార్యాలయంలో పర్యవేక్షణాధికారి వీకే వీరభద్రరావు నరసాపురం మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా మంగళవారం పూర్తి అదనపు బాధ్యతలు బాధ్యతలు చేపట్టారు. ఆయన్ని కార్యాలయ సిబ్బంది, పలువురు ప్రజాప్రతినిధులు అభినందించారు. ఇక్కడ పనిచేసిన ఎంపీడీఓ ఎన్వీ శివప్రసాద్‌యాదవ్‌కు డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ (డీఎల్‌డీఓ) గా పదోన్నతి లభించిన విషయం తెలిసిందే.

హుండీ ఆదాయం లెక్కింపు


హుండీ ఆదాయం లెక్కింపు దృశ్యం

పెనుగొండ: పెనుగొండలో శ్రీనగరేశ్వర మహిషాసురమర్ధనీ వాసవీ కన్యకపరమేశ్వరి ఆలయంలో మంగళవారం నిర్వహించిన హుండీ లెక్కింపులో రూ.7,74,669 ఆదాయం వచ్చినట్టు ఆలయ కార్యనిర్వహణాధికారి బళ్ల నీల కంఠం తెలిపారు. 158 రోజులకు హుండీ ఆదాయాన్ని లెక్కించినట్లు పేర్కొన్నారు. అన్నదానం హుండీ ద్వారా రూ.18,114 ఆదాయం వచ్చినట్టు తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డు చైర్మన్, మండల సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

తోపుడు బండి వితరణ


వృద్ధురాలికి తోపుడు బండిని అందజేస్తున్న తాతాజీ

పాలకొల్లు సెంట్రల్: జొన్నపొత్తుల వ్యాపారం చేసుకునే ఓ వృద్ధురాలికి వైఎస్సార్ సీపీ దెందులూరు నియోజకవర్గ ఇన్‌చార్జి యడ్ల తాతాజీ మంగళవారం స్థానిక లాకు సెంటర్ 21వ వార్డులో తోపుడు బండిని అందజేశారు. చిన్న బండిపై వర్షానికి తడుస్తూ, ఎండకు ఎండుతూ అనేక ఇబ్బందులకు గురవుతోందని స్థానిక నాయకులు తెలపగా ఆమెకు ఈ బండి అందించినట్టు తాతాజీ చెప్పారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మానుకొండ శ్రీనుబాబు తదితరులు పాల్గొన్నారు.

పీఆర్ 126 వరి రకాన్ని అనుమతించాలి


తూర్పుపాలెంలో మాజీ మంత్రి శ్రీరంగనాథరాజుకు వినతి పత్రం అందిస్తున్న పోడూరు రైతు సంఘ నాయకులు


శ్రీరంగనాథరాజును సత్కరిస్తున్న ఎస్ ఇల్లింద్రపర్రు గౌడ బీసీ సంఘ నాయకులు

పెనుగొండ: రైతులకు లాభదాయకంగా ఉన్న పీఆర్ 126 వరి రకాన్ని అనుమతించేందుకు కృషి చేయాలని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజుకు రైతులు విజ్ఞప్తి చేశారు. మంగళవారం తూర్పుపాలెంలో పోడూరు గ్రామ రైతు సంఘ నాయకులు వినతి పత్రం సమర్పించారు. తక్కువ కాలపరిమితితో పాటు, అధిక దిగుబడులు వస్తూ రైతులకు లాభదాయకంగా మారిందని వివరించారు. అయితే, వ్యవసాయ శాఖ పీఆర్ 126 రకాన్ని సాగు చేయవద్దంటూ ప్రచారం చేస్తుందన్నారు. పీఆర్ 126 రకాన్ని నోటిఫై చేయకపోవడం వల్ల ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేయమంటూ అధికారులు చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు. మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు మాట్లాడుతూ సమస్యను సీఎం జగన్, వ్యవసాయ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళతామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో పోడూరు సొసైటీ అధ్యక్షుడు రుద్రరాజు శివాజీ రాజు, ఏపీ సీడ్స్ కార్పొరేషన్ డైరెక్టరు పోతుమూడి రామచంద్రరావు, నెక్కంటి తిరుపతి రాయుడు, రుద్రరాజు శివ, కోసూరి సత్తిరాజు, నెక్కంటి త్రిమూర్తులు, పోతుమూడి మరిన్నియ, రుద్రరాజు స్వామి రాజు, విడిదేసి వెంకటేశ్వర్లు, రైతు సంఘ నాయకులు పాల్గొన్నారు.

గౌడ బీసీ నాయకుల కృతజ్ఞతలు

పెనుగొండ / పెనుమంట్ర: పెనుమంట్ర మండలం సోమరాజు ఇల్లింద్రపర్రులో కమ్యూనిటీ భవన నిర్మాణానికి రూ.20 లక్షలు మంజూరు చేసి, నిర్మాణాన్ని చేపట్టినందుకు గౌడ, బీసీ సంఘ నాయకులు మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజును మంగళవారం ఘనంగా సత్కరించారు. నిర్మాణం పూర్తి చేయడానికి మరో రూ.5 లక్షలు మంజూరు చేయడంతో సంఘ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వనం సూర్యనారాయణ, మారిశెట్టి శ్రీను, ముప్పిడి ఏసు, మాన్యం మాణిక్యాలు, మారిశెట్టి పెద్ద శ్రీను, మాన్యం రామకృష్ణ, దాసరి శ్రీను, కావలి శ్రీను, మోద శ్రీనులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

పోడూరు: పాలకొల్లు ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ టీచర్లు, ఆయా పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు సీడీపీఓ సీహెచ్ ఇందిర మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోడూరు మండలం వద్దిపర్రు శివారు చింతలగరువులో అంగన్‌వాడీ టీచర్ (ఓసీ జనరల్), జిన్నూరు పెదపేటలో అంగన్‌వాడీ టీచర్ (ఎస్సీ), పెనుమదం శివారు రేజర్ల వారిపేటలో అంగన్‌వాడీ ఆయా (ఓసీ జనరల్), యలమంచిలి మండలం అడవిపాలెం శివారు గాంధీనగర్‌లో అంగన్‌వాడీ ఆయా (ఎస్సీ), కట్టుకాలువలో అంగన్‌వాడీ ఆయా (బీసీ–బి) పోస్టులు ఖాళీగా ఉన్నట్టు పేర్కొన్నారు. స్థానికులైన వివాహిత మహిళలు 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండి 21–35 ఏళ్ల మధ్య వయస్సున్న వారు అర్హులని, ఈ నెల 16వ తేదీలోగా పోడూరులోని ఐసీడీఎస్ ప్రాజెక్ట్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తుతో పాటు విద్యార్హతలు, నివాస, కుల, పుట్టిన తేదీ తదితర ధ్రువీకరణ పత్రాల జిరాక్స్ కాపీలు అందజేయాలని, పూర్తి వివరాలకు పోడూరు ఐసీడీఎస్ ప్రాజెక్ట్ కార్యాలయంలో సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

సీఎం జగన్‌ను మరోసారి గెలిపించుకుందాం


యాళ్లవానిగరువు సచివాలయంలో మాట్లాడుతున్న ఆనందప్రకాష్

పాలకొల్లు అర్బన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి గెలిపించే బాధ్యత దళిత, బహుజనులదేనని రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబర్ చెల్లెం ఆనందప్రకాష్ అన్నారు. యాళ్లవానిగరువు గ్రామ సచివాలయ ఆవరణలో మంగళవారం డ్వాక్రా మహిళలు, వలంటీర్లు, వైఎస్సార్ సీపీ నాయకులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. బాబా సాహెబ్ బీఆర్ అంబేడ్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారం దళిత, బహుజనులకు రాజ్యాంగ ఫలాలు దక్కేలా సీఎం జగన్ పాలన సాగిస్తున్నారని చెప్పారు. ఐదేళ్లలో రూ.2.76 లక్షల కోట్లు సంక్షేమ ఫలాలు దళిత, బహుజనులకు అందించారన్నారు. అవినీతి చక్రవర్తి చంద్రబాబు, దత్తపుత్రుడు పవన్ కల్యాణ్, లోకేష్‌లు రానున్న ఎన్నికల్లో చిరునామాలు గల్లంతవ్వడం ఖాయమని అన్నారు. బుధవారం గాంధీబొమ్మల సెంటర్‌లో నిర్వహించే సామాజిక సాధికార బస్సుయాత్రకు మహిళలు, యువజనులు, రైతులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. పార్టీ మండల కన్వీనర్ విప్పర్తి ప్రభాకరరావు, వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు నక్కా ఇర్మియారాజు, పార్టీ నాయకులు అంబటి శేషగిరి, మరపట్ల ప్రవీన్, నల్లి నాగరాజు, ఊటాల చిట్టిరాజు, సబ్బే శ్రీను తదితరులు పాల్గొన్నారు.

బాణసంచా విక్రయాల్లో నిబంధనలు తప్పనిసరి


మాట్లాడుతున్న ఆర్డీఓ అంబరీష్

నరసాపురం రూరల్: దీపావళి పండుగరోజున ఎలాంటి ప్రమాదాలు జర గకుండా సంబంధిత అధికారులు పటిష్ట చర్యలు చేపట్టాలని ఆర్డీవో డాక్టర్ యంఏ అంబరీష్ అన్నారు. మంగళవారం నరసాపురం సబ్ కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో దీపావళి దుకాణదారులతో ఆయన సమావేశం నిర్వహించారు. నరసాపురం డివిజన్ పరిధిలో ప్రభుత్వం జారీ చేసిన విధి విధానాలకు అనుగుణంగా దుకాణాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనధికారికంగా బాణసంచా తయారు చేసినా, ఒకే లైసెన్స్‌పై రెండు, మూడు దుకాణాలు ఏర్పాటు చేసిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో తహసీల్దార్లు ఎస్ఎం ఫాజిల్, అనితా కుమారి, సీఐ శ్రీనివాస్‌యాదవ్, ఎస్సై వీరబాబు, అగ్నిమాపక అధికారి భాస్కరరామం, రెవెన్యూ సిబ్బంది సురేఖ, దేవి, నరసింహమూర్తి, సత్యనారాయణ, నారాయణ తదితరులు ఉన్నారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై దృష్టి


శివనారాయణరెడ్డి

పాలకొల్లు సెంట్రల్: సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల గుర్తింపుపై ప్రత్యేక దృష్టి పెట్టామని పాలకొల్లు నియోజకవర్గ రిటర్నింగ్ ఆఫీసర్, కోనేరు రంగారావు కమిటీ డిప్యూటీ కలెక్టర్ వి.శివనారాయణరెడ్డి తెలిపారు. మంగళవారం బాధ్యతలు స్వీకరించిన ఆయన తొలుత స్థానిక పంచారామక్షేత్రం క్షీరారామలింగేశ్వర స్వామిని దర్శించుకున్నారు. స్వామివారికి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో నియోజకవర్గంలోని తహసీల్దార్‌లు, బీఎల్‌ఓలతో సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో ఉన్న 190 పోలింగ్ బూత్‌లను సెక్టార్‌లుగా విభజిస్తామని, ఒక్కో సెక్టార్‌కు 10 నుంచి 12 బూత్‌లు ఉంటాయని, శివారు ప్రాంతంలో ఉన్న గ్రామాల్లో మూడు, నాలుగు బూత్‌లు ఉన్నా వాటిని ఒక సెక్టార్‌గా విభజిస్తామని తెలిపారు. మొత్తం 18 నుంచి 20 సెక్టార్‌లుగా విభజించే అవకాశం ఉంటుందన్నారు. గత ఎన్నికల్లో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఎన్ని? ఎక్కడెక్కడ ఉన్నాయి? ఎన్ని ఘర్షణలు జరిగాయి? ఎంతమందిపై రౌడీషీట్ ఓపెన్ చేశారనే సమాచారం పోలీసులను కోరినట్టు చెప్పారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో రూరల్‌లో 1200, పట్టణంలో 1400 ఓటర్లను కేటాయించామన్నారు. ఫారమ్ 6, 7, 8ల ద్వారా ఓటర్లు నమోదు, మృతులు, పర్మినెంట్ షిఫ్టింగ్ అయిన వారిని తొలగించడం, అసెంబ్లీ నియోజకవర్గంలో ఓటు బదిలీ, పేర్లలో తప్పొప్పులను సరిదిద్దడం చేస్తున్నామని వివరించారు. ఈ ప్రక్రియ డిసెంబర్ 9వ తేదీ వరకూ కొనసాగుతుందని వివరించారు.

పథకాలపై విస్తృతంగా ప్రచారం చేయాలి

ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి


సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ చీఫ్ విప్ ప్రసాదరాజు

నరసాపురం: ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, నిత్యం ప్రజల్లో ఉండాలని వైఎస్సార్ సీపీ పార్టీ శ్రేణులకు ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు సూచించారు. మంగళవారం ముదునూరి తన క్యాంపు కార్యాలయంలో ఉదయం నరసాపురం మండలం, సాయంత్రం నరసాపురం మున్సిపాలిటీ, మొగల్తూరు మండలాల పార్టీ బూత్ కన్వీనర్లతో విడివిడిగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముదునూరి మాట్లాడుతూ బూత్ కన్వీనర్లు మరింత చురుగ్గా పని చేయాల్సిన సమయం వచ్చిందని చెప్పారు. త్వరలో ఎన్నికలు రాబోతున్న నేపథ్యంలో ప్రభుత్వ పథకాలను మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఓటర లిస్టులు, కొత్త ఓటర్లను చేర్చే విషయంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. కొత్త ఓటర్ల నమోదు, చనిపోయిన వారి ఓట్లు తొలగింపు విషయంలో ఎలాంటి పొరపాట్లు లేకుండా వ్యవహరించాలని చెప్పారు. బూత్ కన్వీనర్లు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

మంచినీటి పరిశుభ్రతపై అవగాహన


నరసాపురం : కుళాయి చెరువు వద్ద నుంచి జల్ దివాలీ ర్యాలీ నిర్వహిస్తున్న మెప్మా సిబ్బంది

నరసాపురం: నరసాపురం మున్సిపాలిటీలో మెప్మా ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జల్ దివాలీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మెప్మా సిబ్బంది స్థానికులతో కలిసి మున్సిపల్ వాటర్‌వర్క్స్ కార్యాలయం వద్ద నుంచి అవగాహన ర్యాలీ నిర్వహించారు. మంచినీటి పరిశుభ్రతపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వాటర్‌వర్క్స్ ఏఈ సునీల్ మాట్లాడుతూ ప్లాస్టిక్ సీసాల్లో నీటిని తాగకూడదన్నారు. గాజు పాత్రల్లో, స్టీల్, ఇత్తడి, రాగి పాత్రల్లో నిల్వ ఉంచిన నీటినే తాగాలని సూచించారు. మున్సిపల్ వాటర్‌వర్క్స్ వద్ద నిత్యం మంచినీటిని ఏ విధంగా శుభ్రం చేస్తారో ప్రజలకు వివరించారు. వివిధ రాష్ట్రాల్లో మంచినీటి శుభ్రత అంశంలో పాటించే విధానాలను ఇంజినీరింగ్ అధికారులు వివరించారు. కార్యక్రమంలో మెప్మా సీఎంఎం శోభన్ భాస్కర్, సీపీ కృష్ణ ప్రసాద్, డీఈఓ షన్ముఖదేవి, డ్వాక్రా సంఘాల మహిళలు పాల్గొన్నారు.

పురపాలక సంఘం ఆధ్వర్యంలో..

పాలకొల్లు సెంట్రల్: పట్టణ పురపాలక సంఘం ఆధ్వర్యంలో జల్ దివాలీ (నీటి దీపావళి నీళ్ల కోసం మహిళలు, మహిళల కోసం నీళ్లు) కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం స్థానిక వాటర్ వర్క్స్‌లో డ్వాక్రా ఎస్‌హెచ్‌జీ సభ్యులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఈ సాంబశివుడు మాట్లాడుతూ ప్రజలకు శుద్ధి చేసిన తాగునీటిని ఎలా అందిస్తారో ఫ్లాంట్‌లో ఒక్కో విభాగం చూపించి వివరించారు. వివిధ దశల్లో నీరు శుద్ధి చేసిన తరువాతే నీటిని సప్లై చేస్తారని చెప్పారు. ఆర్‌సీ టెస్ట్ చేయడం, శుద్ధి చేసిన నీటిని ఈఎల్‌ఎస్‌ఆర్ ట్యాంకులకు పంపడం వంటివి వివరించారు. కార్యక్రమంలో సీఎంఎం రత్నాకర్, ఆర్‌ఓలు సునేత్ర, రాధ, ఆర్‌పీలు, స్వయం సహాయక సంఘ సభ్యులు పాల్గొన్నారు.

సీఎం జగన్ మేలు జర్నలిస్టులు మరువలేరు


ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరిని సత్కరిస్తున్న జర్నలిస్టులు

నరసాపురం: అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు మూడు సెంట్లు చొప్పున ఇంటి స్థలాలు ఇవ్వాలని కేబినెట్‌లో నిర్ణయం తీసుకోవడం పట్ల నరసాపురం ఏపీయూడబ్ల్యూజే ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం వారు ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజును ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. సంఘ గౌరవ అధ్యక్షుడు పండా నాగేంద్రత్రినాథ్, కార్యదర్శి ఎస్ మారుతి మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జర్నలిస్టులు అందరికీ మూడు సెంట్లు ఇంటి స్థలం ఇవ్వాలని నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని చెప్పారు. ఈ సందర్భంగా ముదునూరి మాట్లాడుతూ కేబినెట్ నిర్ణయంతో, జర్నలిస్టుల భాగస్వామ్యంతో ఇంటి స్థలాలు ఇవ్వబోతున్నామని చెప్పారు. కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

శిశు మరణాలను అరికట్టాలి

నరసాపురం: గర్భిణులు ఆరోగ్యం విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని నరసాపురం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చల్లా దానయ్యనాయుడు అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వద్ద శిశు సంరక్షణా దినోత్సవం సందర్భంగా మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన మాట్లాడారు. గర్భిణులు పోషకాహారం తీసుకోవాలని సూచించారు. పుట్టిన బిడ్డలకు సరైన సమయంలో అవసరమైన టీకాలు అందించాలని చెప్పారు. శిశు మరణాలను అరికట్టాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు ఆర్ సుప్రియ, ఎస్ శిరీష, ఆసుపత్రి సూపరింటెండెంట్ జాన్‌హరిసన్, ఆసుపత్రి చైర్మన్ గొట్టుముక్కల సూర్యనారాయణరాజు పాల్గొన్నారు.

శెట్టిబలిజ కాలనీలో రహదారులకు ప్రతిపాదనలు


తామరాడ శెట్టిబలిజ కాలనీలో సమస్యలు విన్నవించుకొంటున్న మహిళలు

పెనుగొండ: తామరాడ శెట్టిబలిజ కాలనీలో రహదారులు, కల్వర్టు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు ఆదేశించారు. మంగళవారం తామరాడకు చెందిన కాలనీ వాసులు తూర్పుపాలెంలో మాజీ మంత్రి శ్రీరంగనాథరాజును కలిసి సమస్యలు విన్నవించారు. దీంతో ఆయన మంగళవారం సాయంత్రం కాలనీలో పర్యటించి సమస్యలను పరిశీలించారు. సత్వర పరిష్కారం చేస్తామని భరోసా ఇచ్చారు. దీంతోపాటు తామరాడ అరుంధతీ పేటలో కమ్యూనిటీ భవన నిర్మాణానికి, మరో ఎస్సీ కాలనీలో అంబేడ్కర్ విగ్రహం వద్ద శ్లాబు నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేయనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తోలేటి శ్రీను, సర్పంచ్ మాకినీడి కోట సత్యనారాయణ, పార్టీ ప్రధాన కార్యదర్శి దంపనబోయిన బాబూరావు, పెనుగొండ ఏఎంసీ చైర్మన్ కుసుమే రాంబాబు, కానూరి సత్యనారాయణలు పాల్గొన్నారు.